పద్మశాలి యువజన సంఘం అధ్వర్యంలో 4వ రోజు రాష్ట్ర స్థాయి క్రెకెట్ టోర్నమెంట్ | 1

పద్మశాలి యువజన సంఘం అధ్వర్యంలో 4వ రోజు రాష్ట్ర స్థాయి క్రెకెట్ టోర్నమెంట్

నారద వర్తమాన సమాచారం భూదాన్ పోచంపల్లి, ప్రతినిధి:

భూదాన్ పోచంపల్లి పద్మశాలి యువజన సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రెకెట్ టోర్నమెంట్ లో బాగంగా 4 రోజు సూపర్ 9 వచ్చిన జట్లకు మ్యాచ్ లు నిర్వహించడం జరిగింది. క్వాటర్ పైనల్ వెళ్లిన జట్లు జలాల్ పుర్, సూపర్11 ఘట్కేసర్, నారాయణ పురం, జూలురు, పోచంపల్లి సూపర్ 11 జట్లు క్వాటర్ పైనల్ కి వెళ్లినట్లు రేపు అనగా ఈనెల 2 న సెమీపైనల్, పైనల్ మ్యాచ్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతి 25000 రూపాయలు, రెండవ బహుమతి 12000 రూపాయలు, మ్యాన్ ఆఫ్ ధి సిరీస్ ఇవ్వనున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు పద్మశాలి యువజన సంఘం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోచంపల్లి అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ సురపల్లి రమేష్, పద్మశాలి యువజన సంఘం సలహాదారులు భోగ స్వామి, అధ్యక్షులు సురపల్లి రాము హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి యుగెందర్, ఉపద్యక్షులు రుద్ర చందు, ప్రధాన కార్యదర్శి అడేపు అరవింద్, సహాయ కార్యదర్శి అటిపాముల ధర్మేందర్, కోశాధికారి సురపల్లి జగదీష్, మదినాల మహేష్ ,ఎలే శివశంకర్, మరియు సంఘ సభ్యులు గంజి నరేందర్, పాలది సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.